ఈవారం గ్రహబలం

1-11-1964 మొదలు 7-11-1964 వరకు

రచన :- ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అస్ట్రాలజీ చిక్కడపల్లి మెయిన్ రోడ్ హైదరాబాద్-20

మేషం

(అశ్వని, భరణి కృత్తిక 1)

ఈ వారంలో ఎక్కువ భాగం ఎంతో ఆనందోత్సాహాలతో గడచిపోతుంది మీ పైన యింత కాలము ఉంటున్న బాధ్యతలు తొలగిపోవడంచేత మీరు శాంతిగా జీవించగలగటము మీ చుట్టూ ఉన్నవారిని అనేక విధాల ఉత్సాహపరచగలగటమూజరుగుతుంది వారమధ్యంలో మీ ఆర్థిక పరిస్థితిలో మంచి మార్పులు రావటంచేత మీరు ఈ విషయంలో నిశ్చింతగా కాలం గడపగలుగుతారు. మీ వ్యాపారంలోగాని వృత్తిలోగాని మీరు తలపెట్టుకొన్న అభివృద్ధికరమైన మార్పులు తప్పక చేయగలిగే పావకాశం ఉంది మీలో ఆత్మవిశ్వాసం ప్రబలటంచేత ఎటువంటిఆటంకాలు ఎదురైనప్పటికీ ధైర్యంతో ఎదుర్కొని విజయం సాధించగలరు ఆరోగ్యం పూర్వంలో కంటె మెరుగవుతుంది కాని వారం చివరిభాగంలో ఏవో కొంత తగాదాలు మాత్రంతప్పక పోవచ్చును.

వృషభం

కృత్తిక 2,3,4 రోహిణి మృగశిర 1,2

మీ వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలో తగినంత అభివృద్ధి తప్పక సాధింపబడుతుందనే చెప్పవచ్చు. కాని వారంమధ్యభాగం నుండి మీరు చాలా శ్రమించి పని చేయవలసి ఉంటుంది. ఆర్థికంగా మీకేవిధమైన లోటుపాటు కలుగదు మొదటి రెండు రోజులలో శరీరారోగ్యం సరిగా లేకపోవటంచేత గాని, వేరే ఏయితర కారణాలచేత గాని మీరు ఆశించినంత ఆనందము లభించకపోవచ్చును. కాని మిగిలిన అన్ని రోజులూ ఎంతో హాయిగా మిత్రులతో సరసవల్లాపాలాడుతూ కాలంగడుపగలుగుతారు అన్ని విధాల ఉత్సాహకరమైన వాతావరణం మీకు కనబడుతున్నప్పటికీ మీ ఆరోగ్య విషయంలోమా. వ్యతిరేకత విషయంలోనూ జాగ్రత్త వహించాల్సిన అవసరమే ఉంటుంది కోర్టువిషయాలూ స్పెక్యులేషన్ శుభ ఫలితాలను యివ్వలేకపోవచ్చును.

మిధునం

(మృగశిర 3, 4 ఆర్ద్ర పునర్వసు 1, 2, 3)

మీ కుటుంబ ఆరోగ్య పరిస్థితులు చాలా సంతృప్తికరంగా ఉంటాయని చెప్పటంలో సందేహంలేదు దీపావళి పండుగ రోజున పరోక్షంగా పెద్ద మొత్తాలలో ధనలాభం కలిగే పావకాశం ఉంది. అది అత్యధికారి పైపునుండి కావచ్చును. స్పెక్యులేషన్ ద్వారా కావచ్చును. లేదా ఏ యితర మార్గముద్వారానైనా కావచ్చును. కాని అవిధమైన లాభంకలిగేవరకూ మీ మనస్సుకు ప్రశాంతి లభించే విలు లేదు కాలాంతంలోని రెండు రోజులలో మీకు ఎంతో సంతోషంతోకీలించగలుగుతారు. మీరు మీ మిత్రులతో కలసి ఏదైనా విశోదయాత్రకు వెళ్ళటంగాని లేదా వేరే ఏవైనా ప్రత్యేకమైన కార్యక్రమాలలో పాల్గొని అమితమైన ఆనందాన్ని పొందటంగాని జరుగవచ్చును. మీ వ్యాపారం చాలా అభివృద్ధిని సూచిస్తూంటుంది. కోర్టు విషయాలలో కూడా మీకే విజయం లభించగలదు.

కర్కాటకం

(పునర్వసు 4 పుష్యమి ఆశ్లేష)

మీ వ్యాపారంలో మంచి అభివృద్ధి కనబడుతూనే ఉంటుంది. కాని శ్రమించి పని చేయటమూ నిరుత్సాహకరమైన పరిస్థితులు కొన్ని ఎదురవటమూ జరుగవచ్చును. మీ వృత్తి వ్యాపారంలో కూడా చాలా అభివృద్ధి కనబడవచ్చును. మీ ఆరోగ్యం ఇదివరలోకంటె చాలా మెరుగుగానే ఉంటుంది మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలలో అభివృద్ధికరమూ లోపముండదు. ప్రభుత్వశాఖలనుండి మీకు కొన్ని అనుకూలతలు కలగటం నిశ్చయమై ఉన్నప్పటికీ ప్రస్తుతానికి ఆ విషయాలు కాయిదా చేయబడవచ్చును కోర్టువిషయాలు స్పెక్యులేషన్ ప్రస్తుతానికి ప్రయోజనకారులు కాజాలవు.

సింహం

(మఘ, పుబ్బ ఉత్తర 1)

మీ ఆరోగ్య విషయంలోనూ కుటుంబ విషయంలోనూ, ఆర్థిక విషయంలోనూ మీకు యింతవరకూ కలుగుతూ వచ్చిన యిబ్బందులు యిప్పుడు పూర్తిగా తొలగిపోవటం చేత మీకు ఎంతో సంతృప్తి కలుగుతుందనటంలో సందేహంలేదు. రాజకీయ కార్యకులు నుండిగాని ప్రభుత్వాధికారులనుండి మీకు కలగవలసిన సహాయం విషయంలోగాని ఏ విధములైన ఆటంకాలు ఉండవు. కాని కోర్టు విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ మీకు విజయం లభించకపోవచ్చును. మీ కుటుంబ సంబంధమైన విషయాలలో మీకు పరిపూర్ణమైన సంతృప్తి కలుగుతుందని చెప్పేసావకాశం లేదు. మీ అవసరాలకు సరిపడే డబ్బు తప్పక మీ చేతికి అందుతూనే ఉంటుంది ఈ విషయంలో మీకే విధమైన అసంతృప్తి కలుగదనే చెప్పవచ్చును. కాని వేరే ఏ యితర కారణాలవల్లనో మీ మనస్సుకు ఆనందోత్సాహాలు కొరవడే వీలున్నది ఆరోగ్యం ఇదివరలోకంటె మెరుగుగానే ఉంటుందని చెప్పటంలో సందేహం లేదు.

కన్య

ఉత్తర 2,3,4 హస్త, చిత్త 1,2

కాస్తంగా మీ కీర్తి లోపం లేకుండగానే కనబడుతుంది. కాని మీకు సంబంధించిన ఏ ఒక్క విషయంపై నయినా మీ మనస్సు స్థిరంగా నిలవలేక పోతుంది. దానివల్ల మీ మనస్సుకు తగినంత విశ్రాంతి లభించకపోవచ్చును పర్యవసానంగా మీకు శోభనానికి విశ్రాంతి ఏమీ లోపం ఉండదు. కాని మీరు మీకు సంబంధించిన ఏ విషయంలోనూ మనసులోన్ని సాధించే పావకాశం ఉండదు ఆర్థికంగా గొప్ప అభివృద్ధి సూచింపబడకపోయినా యిబ్బందులు పాలు కావలసిన అవసరంలేదు. మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు పురోగతికే సూచిస్తూంటాయి. వారాంతంలో కుటుంబంలోని వ్యక్తులతోగాని, బంధుమిత్రులతోగాని వాదోపవాదాలుకలిగే పరిస్థితులు ఏర్పడగలవు. కోర్టు విషయాలకూ, స్పెక్యులేషన్ కూ దూరంగా ఉండటమేమంచిది అరోగ్యానికి గురికాకుండా తగినంత శ్రద్ధ వహించటం కూడా అవసరమే అవుతుంది.

తుల

(చిత్త 3,4, స్వాతి విశాఖ 1,2,3)

మీ బంధు మిత్రులద్వారా ఎంతో ఆనందాన్ని సాధించుకోవాలని మీరు ఆశిస్తూ ఉండవచ్చు కాని ఆ ఆశలు పూర్తిగా నెరవేరుతయ్యే పావకాశంలేదు అలాగే మీరు ఎదురుచూస్తున్నడబ్బు వారమధ్యం వరకూ మీ చేతికి అందక పోవచ్చును. ఈ కారణంచేత మీ మనస్సు కాస్తాకలిక ఆందోళనకు గురి అయ్యే వీలున్నది. మీ అత్తవారివైపు నుండి మీకు సహకారం లభించగలదు. ఆ విధంగా మీ మనస్సు కొంత అశాంతికి గురికావచ్చును దీనికి తోడు మీఆరోగ్యం కూడా మీకు ఈవారంలో తగినంత ఉత్సాహాన్ని అందజేయలేక పోతుంది ఏదో మానసిక అసంతృప్తి కారణంగా ఈ వారంలో వచ్చే దీపావళి పండుగ మీకు తగినంత ఆనందాన్ని అందించలేక పోవచ్చును.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

మీ ఉద్యోగంలో మీకు మంచి గౌరవం ఆదరణ లభించగలవు మీవృత్తిలో మీరు సాధించే అభివృద్ధి మిమ్మల్ని ప్రజాబాహుళ్యానికి మరింత సన్నిహితులనుగా చేసుంది వ్యాపారంలో కొన్ని ఒడుదుడుకులు తప్పకపోయినప్పటికీ లాభాల విషయంలో కాని పురోభివృద్ధి విషయంలో గాని వివిధమైన లోపమూ కనపించదు. కాని కుటుంబంలోని వ్యక్తులు మీకు తమ పూర్తి సహకారాన్ని అందజేయలేకపోతారు. ఆ విధంగా మీ మనస్సు కొంత అసంతృప్తికి గురికావచ్చును దీనికి తోడు మీఆరోగ్యం కూడా మీకు ఈవారంలో తగినంత ఉత్సాహాన్ని అందజేయలేక పోతుంది ఏదో మానసిక అసంతృప్తి కారణంగా ఈ వారంలో వచ్చే దీపావళి పండుగ మీకు తగినంత ఆనందాన్ని అందించలేక పోవచ్చును.

ధనుస్సు

మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1)

వర్తమాన సాధారణంగా వారమధ్యం వరకూ మీ ఆశలకూ, ఆశయాలకూ వ్యతిరేకత మాత్రమూ ఏర్పడదు కాని [illegible] దినాలలో ఏవో కొత్త కొత్త బాధ్యతలు పడిన వేసుకొనవలసిరావటంచేత మీరు సుఖ శాంతులలో కాలం గడిపే వీలుండకపోవచ్చును మీవ్యాపారవిషయాలలోగాని ప్రభుత్వాధికారులనుండి మీకు కలగవలసిన సహాయం విషయంలోగాని ఏ విధములైన ఆటంకాలు ఏర్పడవు. కాని కోర్టు విషయాలలోనూ, స్పెక్యులేషన్‌లోనూ మీకు విజయం లభించకపోవచ్చును. మీ కుటుంబ సంబంధమైన విషయాలలో మీకు పరిపూర్ణమైన సంతృప్తి కలుగుతుందని చెప్పేసావకాశం లేదు. మీ అవసరాలకు సరిపడే డబ్బు తప్పక మీ చేతికి అందుతూనే ఉంటుంది ఈ విషయంలో మీకే విధమైన అసంతృప్తి కలుగదనే చెప్పవచ్చును. కాని వేరే ఏ యితర కారణాలవల్లనో మీ మనస్సుకు ఆనందోత్సాహాలు కొరవడే వీలున్నది ఆరోగ్యం ఇదివరలోకంటె మెరుగుగానే ఉంటుందని చెప్పటంలో సందేహం లేదు.

మకరం

(ఉత్తరాషాఢ 2,3,4 శ్రవణం ధనిష్ఠ 1,2)

ఈ రాశికి సంబంధించిన కొంతమంది పైనా యీవారంలో ఉద్యోగాభివృద్ధి సూచింపబడుతోంది వృత్తి, వ్యాపారాలు కూడా పురోగమనాన్నే సూచిస్తూంటాయి ఈ వారంలోని మొదటి రెండు రోజులలో చెప్పుకొనదగినవి లేవు మేమీ ఉండకపోయినా. మిగిలిన రోజులలో మీరు ఎంతోహాయిగా జీవించగలుగుతారు. యిదివరలో లేని ఆత్మవిశ్వాసం యిప్పుడుమీలో కలిగిమిమ్మల్ని అన్ని విధాలా ముందుకు నడిపిస్తూ ఉంటుంది. మీకు సంబంధించి అన్ని రంగాలలోనూ మీరుసాధించే విజయాలు మీకు గర్వకారణంకాగలవు. మీ ఆర్థిక పరిస్థితి యిదివరలోకంటె ఎంతో ఎక్కువ మెరుగవుతుంది. మీ ఆరోగ్యం కుటుంబ సభ్యులు మీకెంతోఉత్సాహాన్ని ప్రసాదించేవిగా ఉంటాయి. మీరు మీ తెలివి తేటలతో. చలాకి తనంతో మీ బంధుమిత్రుల సందడినీ మీ పైపు కు ఆకర్షించుకొనగలుగుకారనటంలో సందేహం లేదు.

కుంభం

(ధనిష్ఠ 3,4 శతభిషం పూర్వాభాద్ర 1,2,3)

మీ ఉద్యోగ విషయంలో చాలా కాలంగా ఎదురుచూస్తున్న మార్పులు యీవారంతంలో మీకు సారుకూలపడగలవు. కాని అభరుని మినహా మీకే విషయం తెలియకుండకుండ పోరడంచేత మీమనస్సు కొంత ఆందోళనకు గురికాకతప్పదు డబ్బుసంగూర్చి మీరు పెదగా బాధపడవలసిన అవసరంమేమీ ఉండదు పై చెప్పుకొన్ని విలువైన వస్తువులను గూడా మీరు వారంలో కొనుగోలు చేయగలరు. మీ ఆరోగ్య విషయంలో మీరింకనూ శ్రద్ధ వహించవలసియే ఉంటుంది. మీ బంధుమిత్రులు మీకు తగిన విధాలుగా సహకరించగలుగుతారు. శరీరశ్రమతప్పకపోయినా వృత్తి ఉద్యోగాలలో గౌరవప్రతిపత్తులు పెరుగుతూనే ఉంటాయి. వారమధ్యభాగంనుండి మీ వ్యాపారంలో మంచి మార్పులు కలుగ గలవు. స్పెక్యులేషన్ మాత్రం ప్రయోజనకారి కాజాలదు.

మీనం

(పూర్వాభాద్ర 4 . ఉత్తరాభాద్ర, రేవతి)

ఈవారంలోని మొదటిరెండురోజులు మాత్రమే మీకు అన్నివిధాలా సంతృప్తికరమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయగలుగుతుంది తర్వాత మీరు కోరుకొన కుండానే ఏవో చిక్కులను మీ అంతట మీరు కొని తెచ్చుకొనేసావకాశం ఉంది. మీతోటి వారితోగాని, కుటుంబ మందలి వ్యక్తులతోగాని, మీ బంధుమిత్రులతోగాని తగాదాలు తప్పకపోవచ్చును. మీ ఆరోగ్య విషయంలోనూ, యంత్రపరికరములనుండి శరీరమునకు హానికలుగకుండామా, జాగ్రత్త వహించవలసి యుంటుంది. చాలాతక్కువలో అర్థికమైన యిబ్బందులుకూడా తప్పకపోవచ్చును. మీ వృత్తి, వ్యాపార, ఉద్యోగాలలో శ్రమించి పనిచేయవలసి ఉండటంగాని. మీకు అనుకూలమైన పరిస్థితులు లేకపోవటంచేత మనస్సుచికాకుకు గురికావటంకాని తప్పదు. అనవసరమైన అర్థరహితమైన ఆశలకుసాగాక అత్మశాంతిని పారించు కోవాలని ప్రయత్నిస్తే క్రమక్రమంగా అన్ని శుభ ఫలితాలే కలుగగలవు.

కూపను

పేరు	....	....	....	....
జననస్థలము. సమయము, తేదీ	....	....	....	....
ప్రశ్న ప్రాయుచున్న సమయము. తేదీ	....	....	....	....
ప్రస్తుతపు వృత్తి, మరియు చిరునామా	....	....	....	....
ప్రశ్న	....	....	....	....

(మీ జాతక చక్రము ఉన్న పొడల దీనితో జతపరచండి)

మీ భవిష్యత్తును మీ చేతిలో స్వామీజీ చూస్తారు

సికింద్రాబాద్‌లో తిరుమలగిరిలో డెస్టినీ ఫారమ్ యజమాని శ్రీ ఎస్. తులారామ్ 1984 మే లో తన కూతురి ఆరోగ్యవిషయం స్వామీజీతో సంప్రతించారు ఇలా వ్రాశారు.

"1964 జూలై నెల నా కుమార్తెకు రెండు సమస్యలని చెప్పారు అది చివరిగా నా కుమార్తె జూలై 31 సమయం చెప్పింది".

మీ శారీరక, మానసిక బాధలకు వంటనే సంప్రతించండి.

ప్రొఫెసర్ స్వామి 3-4-481/1 బర్కత్‌పురా లింగంపల్లి క్రాస్‌రోడ్ సిటీ బస్సు స్టాప్, హైదరాబాద్-27

స్కెచ్ :

ప్రణయానోపణపలితం

బ్రోంబాయి మహానగరానికి ఉత్తర భాగాన ఒక పెద్ద లాడ్జింగ్ హౌసుంది లాయరేమి టాటరీ ఏజంట్లేమి టీచర్లేమి స్టెనోగ్రఫిస్టులేమి క్లర్కులేమి, కండక్టర్లేమి--ఒంటరిగా నివసించే అనేకమంది యీ లాడ్జింగు హౌసులోనే నివసిస్తూయుంటారు స్టెనోగ్రఫిస్టుగా మీకూడా అలా నివసించే వారిలో ఒకడు.

రంగస్వామి చాలా విచిత్ర స్వభావాలుగల విచిత్ర వ్యక్తి చదువుకున్నా సంస్కారభావాలులేని మనిషి. గొప్ప కులంలో జన్మించినా, అల్పబుద్ధికి స్వస్తి చెప్పలేని అల్పుడు వరవారివద్ద పగవుదక్కించుకోలేని నిరుపమ మూర్ఖుడు. రవజ్ఞత అంటే ఏమిటో తెలియని మోటుమనిషి ఇతరుల గొప్పదనానికి ఈర్ష్యపడే ఈర్ష్యాళువు. ఈరకంగా అనేక విశ్రుతులు అతని ప్రవృత్తిలో యిమిడి వున్నాయి

అతని రూపం వికారభరితం కుటిలత్వం కాటుక రేఖలవలె అతని మొహంలో ప్రకటమౌతూ వుంటుంది దూర్వాసుని మహాకోపం అతని ముక్కుపైనే దురదురలాడుతూ వుంటుంది అందుకే కాబోలు ఏటక్కరికీ అతనితో కలసి కాపేపు కులాసాగా కబుర్లు చెప్పకోవాలని వుండిదు. పైగా అతని వక్రకూర్పోవటం కూడా అందరికీ ఏవగింపుగానే వుండేది

కుహుకుహుమంటూ పంచమరాగాన్ని ఆలాపిస్తూ ఆనందంగా జీవించే కోయిలకు వలెనే కావు కావుమంటూ కర్కశంగా బ్రతికే కాకిలో కూడా అన్ని కోర్కెలు ఉదయించడం సహజమేకదా! ఆ మహానగరపు విశాల బాటలపైన, దాని బాటికలలోను చిలుకా గోరువంకలా విహరించే జంటల్ని చూస్తే రంగస్వామి హృదయం కూడా ఏదో ఆశాటంతో అలమటించేది.

అతడు ఆగస్టులెలలో పుట్టాడు. ముప్పైకిపైగా ఆగస్టులెలు అవలించుతూనే అవతలికి వెళ్ళిపోయాయి మన్మథ కృపాకాక్షణం కలిగిన తరువాత మధురవసంతం పదిసన్నెండు పార్లమని కిటికీ తలుపు వేసేసుకొంది తలుపు మూసుకునే లోపల ఓ పొడ చెప్పు రంగస్వామిని సూటిగా చివర బడింది. అది ఆ కొంటె కామిని తమ్ముడు మధు విసిరిన చెప్పు కిటికీకే గనక వూచలే లేకపోతే ఆ చెప్పు సూటిగా రంగస్వామి మూతికే తగిలివుండేది! అంతవరకు పలుపులన్నెలపైన తలపులు తరంగాలపైన తేలియాడుతూన్న అతని హృదయం ఒక్కసారిగా అవమానంతో బద్దలైపోయింది తనకూడా కిటికీ తలుపులు వేసి వెనుతిరిగాడు పెమదిరిగిన అతనికి గదగూముమేటు ఆనందరావు ముసిముసి నవ్వులు నవ్వుతూ కనుపించాడు రంగస్వామిగారేదో ప్రయణలోకంలో లీనమైనట్లున్నారు? కోటును వంకీకి తగిలిస్తూ ఆనందరావు అన్న మాటలు ముక్కుల్లో గుచ్చుకున్నాయి రంగస్వామి గుండెలో! తన్మయత్వంలో తాను ఆనందరావును గమనించనే లేదు! తనకు జరిగిన పరాభవాన్ని అతడు గమనించేడేమో! గమనించక పోవటమేమిటీ? అంత జోరుగా వివరబడిన పొడరక్త ప్రతిధ్వని అతనికి వినిపించకుండా వుంటుందా? అతడు ఆనందరావును పరిశీలించి చూశాడు! అతడు చూస్తున్నంతసేపూ ఆనందరావు ముసిముసి నవ్వులు నవ్వుతూనే వున్నాడు. "పలపు ఎంత తలవంపు తెచ్చింది చివరకు? ప్రమదల ప్రణయపు చూపుల్లో యింతటి ప్రళయం దాగివుంటుందా దేవుడా?" వేదాంతిలా ఆలోచిస్తూ తల్పంపై కాలిపోయాడు రంగస్వామి

వెంటనే పత్రికల్లో ప్రకటించాడు ఉద్యోగపు హోదా. మూడువందల వరకు సంపాదన చూచి ఎంతో మంది అతన్ని పెళ్ళి చేసుకోవాలని కాపుతయ పడారు తిరా పెళ్ళి చూపుల వరకు వచ్చే పరిస్థితి "నీ బుల్ డాగ్ మొహానికి భార్యకూడా కావాలా!" అంటూ అంతా జాలకున్నారు! చివరకు యిద్దరు పిల్లలుగల ఓ విధవరాలు అతన్ని ద్వితీయ భర్తగా స్వీకరించటానికి ఒప్పుకుంది ఇద్దరిపిల్లల్ని అనాథాశ్రమంలో చేర్చి పెళ్ళి గాని, ఆమెను పెళ్ళి చేసుకోవని నిష్కర్షగా చెప్పాడు రంగస్వామి మమత గల్గిన ఆ మాతృహృదయం అతని కఠోర పరతుకు అంగీకరించగలదా?

* * *

ఆ లాడ్జింగు హౌసుకు వెనుకవైపు ఓ అందమైన భవనం వుంది దాని రెండో అంతస్థులో ఒక గుజరాతీ కుటుంబంవుంది ఆ కుటుంబంలో వయసొచ్చిన ఓ కొంటె పిల్లవుంది. ప్రతి యువకుణ్ణి తన వలపు చూపులతో యిట్టే ఆకర్షించడం అతడు తన ఆకర్షణకు పడుకుడై తనవైపే చూస్తూంటే అతన్ని గుజరాతీ భాషలో తిట్టడం, చివరకు దళాలున కిటికీ తలుపులు మూసి వేసిగా నవ్వడం అనిడగారి నిత్య కార్యక్రమం ప్రతి యువకుడు ఆమె వింత చేష్టలకు విస్తుపోతూ వుండే వారు అయినా లాడ్జింగు హౌసులోని ప్రహ్మాచారులకి మహానందంగానే యుండేది

ఆ గుజరాతీ కొంటె అమ్మాయి చూపు ఓరోజు రంగస్వామిపై కూడా ప్రసరించింది పలకరించే ఆమె చిరునవ్వుకు అతని వళ్ళంతా పులకరించింది ఆ క్షణ కాలములో అతడు పొందిన ఆనందానికి, కన్న కలలకు అంతులేదు

"ధన్యుణ్ణి సుందరీ! ధన్యుణ్ణి' ఎంత కాలానికీ యీ వెలి వసంతపు పొగరు నాచ లోతున్నాను! దాసుణ్ణి సుందరీ నీ వలపు బంధాలకు దాసుణ్ణి సుందరీ. ఈ దీనుడిపై ప్రసరించే నీదయా ద్రవకులవలాకాగా నిలిపివుంచు, అంటూ అతడు లోలోనే విన్నవించు కుంటున్నాడు. ప్రణయపు పులకరింతలలో అతని శరీరం పరవశం చెందుతోందని. ఆ మైకపు మత్తులో అతడు తూలి సాగాడు ఆ మత్తులోనే అతని ఎడమకన్ను ఎందుకో ముసుకుపోయింది. అంతవరకు చిరునవ్వుల్ని చిందిస్తూవున్న ఆ గుజరాతీ మోహినీ మొహం పట్టరాని కోపంతో కంపించిపోయింది. సాజాత్తు పరమశివుడే రౌద్రరూపంలో అతన్ని అవహించి నట్లయింది. ఏవో కొన్ని అవకళ్ళాలు కూడా ఆమెనోటినుండి నిప్పుకణాలవలె వెలువడ సాగాయి. యూడియట్, పూల్, రాస్కెల్, స్కౌండ్రెల్ ఇలాంటి కొన్ని ఇంగ్లీషు శబ్దాలుకూడ వాటిలో మిళితమై యున్నాయి దళీ

కొత్తరకాలు, సమానాలలో సరికొత్త స్టాకు

కాసుపు కండుగంతై కేరేజ్ చీరలు, బిస్సీ, కడికర మిల్లుపట్టీలు వచ్చేశాయి.

స్వదేశీ క్లాత్ స్టోర్స్

గాంధీనగర్, హైదరాబాద్, ఎ.పి.

(ఫోన్: 42964)

బ్రిటిషు ఆక్రమణకు పూర్వం ఇండియా ఆర్థిక స్థితి

ప్రాంతాలదళలో భారతీయ విషయాలను గురించి అధ్యయనం చేయడమంటే కొంచెం అలవాటుభావం ఉండేది. ప్రాచీనభారతీయతత్వశాస్త్రము కళలు, సారస్వతం, వర్తమానాలలోని యూరపియన్ సంస్కృతి సాధించిన విజయాలను మించి, వుండేదన్న విషయాన్ని శాస్త్రజ్ఞులు ఉపేక్షించలేకపోయినమాట నిజమే 18, 19వ శతాబ్దాలలోని తత్వశాస్త్రవేత్తలు భగవద్గీతను ఒక తరుగులేని భావాలగని అని తెలుసుకున్నారు యూరప్ దేశాలలోని రచయితలంతా కొనుక్కుతున్నారు

పాంస్కృతిక అభివృద్ధిలో భారతీయులు ఉన్నత శిఖరాలను చేరుకున్నారని గుర్తింపబడింది కాని, ఆశోకుని కాలం నుంచి బ్రిటిషువారు వచ్చే వరకూ పొదార్థిక విలువల ఉత్పత్తిచేసే రంగంలో వారు ఒక్క అడుగు కూడా పురోగమించలేదనే వారున్నారు దురదృష్టవశాత్తూ ఈదృక్పథాన్ని బలపర్చేవారు, భారతదేశంలో కూడా చాలా మంది వున్నారు. మాతో మాట్లాడుతూ ఒక భారతీయ చరిత్రకారుడు, క్రీస్తు పూర్వం 8వ శతాబ్దంలోవుండిన రైతు తన సమాధిలోంచి ఇప్పుడు బైటికివచ్చి చూస్తే నేటి భారతగ్రామాలలో అతనికి ఎలాంటి మార్పులేకపడదులనిపిస్తాడు.

ప్రధాన సమస్య

బ్రిటిషు ఆక్రమణ జరిగిన వాటికి భారతదేశపు ఆర్థికాభివృద్ధి పస్థాయిలో వుంది అనేది ఇటీవలి సంవత్సరాలలో భారత ఆర్థిక చరిత్రలో ఒక ప్రధాన సమస్య అయింది పై దృక్పథమే పరిపాటైనదని అంగీకరిస్తే, వలస వాదులు తమ వాగరికతా ఫలితాలను అందిచ్చే వరకూ ఉన్నతిని అభివృద్ధి చేయడంలో భారతీయులు ఏమీ సాధించలేదు గనుక వలస విధానానికి వ్యతిరేకంగా పోరాటం సాగిందడం అనివేకమూ, అపాయకరమూ అవుతుంది. వలసాధిపత్యం ఏర్పడడానికి పూర్వం. ప్రత్యేకించి 17, 18వ శతాబ్దాలలోని ఆర్థిక చరిత్ర పరిగా పరిశీలింపబడకుండా వున్నందువల్ల వలస విధానాన్ని బలపర్చేవారు దాన్ని తమ ప్రచారంలో ఉపయోగించుకున్నారు.

చాలామంది భారతీయ చరిత్రకారులకు చాలా కాలంగా యీ సమస్య యొక్క తీవ్రతనుగురించి తెలుసు. భారతదేశం వలస కానివత్వంలో పడటానికి పూర్వం. ఆదేశపు ఆర్థిక అభివృద్ధిని గురించిన వివిధ విషయాలపై, భారతదేశంలోని చారిత్రిక పత్రికలు చాలా తరచుగా వ్యాసాలు ప్రకటించుకున్నాయి. ఆచార్య లాల్ బహాదూర్ తన "భారత వందర్శనం" అనే గ్రంథంలో ఆ సమస్యకు ఒక భాగాన్ని ప్రత్యేకించారు.

కొత్త దృక్పథం కావాలి

17,18 శతాబ్దాలలోని భారతీయ ఆర్థిక వ్యవస్థనుగురించి, పోనియట్ యూనియన్‌లో పరిశీలనజరిపినవారిలో ప్రథముడు ఆచార్య ఇగోర్ రీస్న (1899-1958) యూరపియన్ దండయాత్రలుజరిగినవాటికి ప్రాచ్యదేశాలఅభివృద్ధి పస్థాయిలో వుంది ఆ విషయంపై

ఎల్. అలయేవ్

జరిగిన చర్చలలో ఆయన శిష్యులు పాల్గొన్నారు ఆ చర్చలు 1957-60 సంవత్సరాల మధ్యసోవియట్ శాస్త్రీయ పత్రికలో ప్రకటింపబడ్డాయి ఆచర్చలో పాల్గొన్నవారి రచనలతోసహా "ప్రాచ్యదేశాలలో పెట్టుబడిదారీ విధానప్రవేశం" అనే వ్యాససంపుటిగా 1962లో ప్రచురింపబడింది.

ఆచర్చయొక్క ప్రధాన ఫలితం ఏమంటంటే, భారతీయ విద్యార్థయనంపై ఇదివరలో బాగా పాతుకుపోయి వున్న భావాలను చాలా వాటిని మార్చుకోవలసి వుంటుందని గట్టి నమ్మకం ఏర్పడడం.

17వ శతాబ్దంలో భారతదేశంలో వలసారంభించిన వచ్చిన యూరపియన్ యాత్రికులు వ్రాసివుంచిన నోట్సులపై ఆధారపడి అప్పటికాలంలో భారత ఆర్థిక వ్యవస్థపతనం చెందివుందనే అభిప్రాయం కలిగి రావడం ఎంతో అతిశయోక్తి అని రుజువుఅయింది. ఈయాత్రికులు మొగల్ సామ్రాజ్య పతనాన్ని చూసి భారతదేశపు పతనమే అనిభావించారు. ఆ పాదుపాలు తమ కోరికల ప్రకారం నిర్మించుకున్నవనగలాలు పాడుపడి వుండడాన్ని వారుచూశారు. కాని ఇతర పట్టణాల అభివృద్ధిని చేతి పరిశ్రమలకూ వర్తకానికి కేంద్రాలుగా వున్న వాటినిగురించికూడా వారువర్ణించారు

17వ శతాబ్దంలోనున్న ఆర్థిక విధానం

భారతీయగ్రామ పరిపాలక సంస్థలను గురించి విభిన్న అభిప్రాయాలున్నాయి. భూమినిదున్నేవారు, చేతి పరిశ్రమలు కొనసాగించేవారు కూడా సభ్యులుగా గల ఆ స్వతంత్రపాలక సంఘాలనే ఇటులకలో భారతీయ సమాజమనే నిర్మాణం ఏర్పడిందని కాని కాలంగడిచినకొద్దీ ఇటులకలు కూడా శిథిలమైపోతాయి. 17వ శతాబ్దంలో చాలా భారతీయ గ్రామాలకు స్వయం పరిపాలన లేకుండాపోయింది. గ్రామ సాముదాయక వ్యవస్థకుపెద్దగా వుండే గ్రామపెద్ద ప్రభుత్వంలోగాని, జమీందారువద్దగాని ఉద్యోగిఅయాడు. సమాజ ఆర్థిక వ్యవస్థ చెదురుపడిపోవడమనేది ఎంతమాత్రం పూర్తిగాలేదు సాముదాయక వ్యవస్థ సభ్యులుమార్కెటులో బాగాళ్ళు మొదలైన ఇనుప పరికరాలు, ఉప్పు, అత్యంత ముఖ్యమైన బట్టలు కొనసాగారు.

భారతీయ రైతులు తమ కుటుంబాలకు కావలసిన బట్టలు తామే తయారు చేసుకోవాన్ని గురించి గ్రంథాలలో చాలా వ్రాయబడింది. కాని భారతదేశంలో అత్యధిక ప్రాంతాలలో ఇది నిజం కాదని రుజువైంది గ్రామంలోగాని, చేతి పరిశ్రమదారులుండే చిన్న పట్టణాలలోగాని బట్టలు చేసేవారువేరే వుండేవారు. వారు గ్రామ సాముదాయక వ్యవస్థ సభ్యులు కాదు వారు తయారుచేసిన దుస్తులకుమంచి అమ్మకం వుండేది. బాగా వెనుకబడివున్న ప్రాంతాలలోను, అంటరాని వారుగా వున్న కులాలలోను మాత్రమే సొంతగా బట్టలు చేసుకుపేవారు.

ఈ అభిప్రాయం చాలా మందికి ఆశ్చర్యం కలిగించవచ్చు ఎందుచేతనంటే, ఇప్పటికీ కూడ భారతదేశంలో రైతులు తీరిక సమయాల్లో నూలు వడికి బట్టలు నేసుకోవడంకద్దు. కాని వారానని ఎందుకు చెప్తున్నారు! ఈ రెండు భారతీయ రైతులకు చాలా తక్కువ భూమి వుంది అందుచేత సహజంగానే వారికి "తీరిక" ఎక్కువ వుంటుంది 11వ శతాబ్దపుభారత దేశంలో వ్యవసాయదారులు ఎక్కువ అయిపోవడం అనే సమస్య వుండేదికాదు చాలా భూమి అదాత్రిమితంగా పడివుండేది. రైతులు సంవత్సరం పొడుగునా ఏదోఒక పొలంలో పని చేస్తూ వుండేవారు జమీందార్లు తమ భూమిని ఎక్కువగా సాగులోకి తీసుకు రావడంతోపాటు రైతులను ప్రోత్సహించేవారు. పన్నులు కూడా ఎక్కువ లేయజేవి

వారుక ప్రభారం రైతులకు భూమి వంశపారంపర్యంగావచ్చేది అంతేగాని గ్రామపాలక సంఘంనుంచి వారికి భూమి వచ్చేదికాదు. జమీందారులు చొరవతోనే భూమిపునర్వితరణజరిగేది. ఒక్కొక్క కుటుంబానికి విలైనంత ఎక్కువ భూమి అభించేటంతకు తద్వారాలైనంత ఎక్కువశక్తి రాబట్టడానికి అలా చేయజేవి (ఆంధ్రలో విస్తారి విధానము. బుందేల్ ఖండ్‌లో ఛేత్ బరారీ, అస్సాములో ఘుమ్మట్ గుజరాత్‌లో వార్య అమల్లో వుండేవి)

బాగా అభివృద్ధిచెందిన బెంగాలు సింధ ప్రాంతాలలో బ్రిటిషు ఆక్రమణ జరగడానికిముందే గ్రామ పరిపాలన సంఘం అంతరించిపోయింది.

బట్టల చేత బాగాఅభివృద్ధిచెందింది

పాటిలేని భారతీయ వస్త్రాలకు 15, 16 శతాబ్దాలలోనే ఆఫ్రికాలోను ఇతర ఆసియా దేశాలలోనూ మంచి మార్కెట్టు వుండేది. 17వ శతాబ్దంలో అవి యూరపియన్ మార్కెట్టును కూడా ఆయించ వారంభించాయి భారతీయ వస్త్రాలకున్న గొప్పదనాన్ని వాటిని చేసేవారి నైపుణ్యంవల్ల సేగాక ఆ కాలంలో శ్రమ విభజనకున్న స్థాయి వల్లకూడా వచ్చింది బట్టలచేత ఒక ప్రత్యేకవృత్తి అయింది. దాని అభివృద్ధి చాలా ఉన్నతస్థాయిని అందుకుంది బట్